సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 20, జూన్ 2024 పేజీలు - 8

# అబివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ ః గత 30 సంవత్సరాలుగా భువనగిరి పట్టణంలోని హౌజింగ్ బోర్డ్ కాలనీలో ప్రజలు డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న, ఎవరు కూడ ముందుకు వచ్చి సమస్యలను పరిష్కరించలేవు. కాని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించబడుతున్నది. మిగతా 2లో



# చింతలపాలెం అంజనీ లైమ్‌స్టోన్ క్వారీ బిల్డింగ్స్‌కి అనుమతులు ఉన్నాయా ?





## 20 సంవత్సరాలుగా టాక్స్ అంటే తెలియని బిల్డింగ్‌లు ఇవి
## ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ కథనాలు
## ఈ కథనాలపై నోటీసులు తప్ప యాక్షన్లు అస్సలు ఉండవు
## అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన సీత మెమోరియల్ స్కూల్ సెకండ్ బిల్డింగ్‌కి అనుమతులు లేవు అని తెలిసి 30 రోజుల పై మాట
## ఎంఈఓ ఎంక్వయిరీ అంటూ 15 రోజులు
## లేబర్ కాలనీకు అనుమతులు లేవని తెలిసి 20 రోజులు
## ఇప్పుడు ఈ మైనింగ్ బిల్డింగ్స్ వీటి పరిస్థితి ఏంటో

చింతలపాలెం మేజర్ న్యూస్ః సూర్యాపేట, చింతలపాలెం మండల కేంద్రంలో గల అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ కట్టడాలు వరుసగా బయటకు వస్తున్నాయి. ఇప్పటికే ఫ్యాక్టరీ యాజమాన్య స్కూల్ బ్లాక్ బి బిల్డింగ్‌కి అనుమతులు లేవంటూ నోటీస్ ఇవ్వడం ఎటువంటి స్పందన రాకపోవడంతో టాక్స్ రిక వరీ కింద 12 లక్షల 14 వేలకు నోటీస్ పంపడం ఆ నోటీస్ టైం కూడా ముగియటం అధికారుల నుంచి స్పందన రాకపోవడంతో ఎన్నో అనుమానాలు దారితీస్తుందని, అంజనీ లేబర్ కాలనీ విషయంలో రెండు నోటీసులు ఇచ్చిన ఒరిగిందేమి లేదని ఇప్పుడు మూడో అంశంగా బయటికి మైన్స్ బిల్డింగ్స్ గురించి పూర్తిగా అనుమతులు లేవని 20 సంవత్సరాలుగా టాక్స్ లేకుండి ఉన్న బిల్డింగ్ అవి ప్రతి సంవత్సరం మార్చిలో అధికారులకు పెద్ద ఎత్తున ముడుపుల ముడతాయని అందువల్ల ఎవ్వరు వీటి గురించి ఎంక్వయిరీ చేయరని అదే సామాన్య ప్రజలు ల్లు అయితే జెసిబి తీసుకెళ్లి మరి కూల్చే వారని కార్పోరేట్ సిమెంట్ ఫ్యాక్టరీ కాబట్టి కాసుల కోసం కక్కుర్తి పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు మార్పు రాకపోతే అధికారులపై ఎంక్వయితీ తప్పదని ప్రతీదీ ఆర్టీ ద్వారా బయటకి వస్తుందని ఇకనుండి అయినా నోటీసులు ఇచ్చిన ప్రతిదానికి స్పంవద తీసుకోవాలని చింతలపాలెం ప్రజలు కోరుతున్నారు. ఇంత పెద్ద కార్పోరేట్ ఫ్యాక్టరీ ఉన్న ఈ చింతలపాలెంలో మిగతా 2లో

# బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్‌కి సన్మానం



*నల్గొండ జిల్లా బ్యూరో*

బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో నల్గొండ కలెక్టర్ గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సి.నారాయణ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ, బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మున్నాస ప్రసన్న, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి, బీసీ మహిళా ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు శంకర్ దుర్గా, పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి గంజి భిక్షమయ్య నేత తదితరులు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారధోరణితో చూస్తే సహించం



వివరాలు 2లో

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ సేవలు



భువనగిరి మేజర్‌న్యూస్ఃబుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలిస్ స్టేషన్‌లో డాన్ టూ డస్క్ సేవలు ప్రారంబించారు. ఈ సందర్భంగా 30 మంది ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి టావల్స్,మాస్కులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమములో ఆర్ సి పాలకుర్తి వేణుమాధవ్,ఆర్.ఇ.సి బల్లి సోమశేఖర్,జెడ్.సి చీకటి మల్ల రాములు,అధ్యక్షులు జీడిగల లక్ష్మయ్య,ఆకుల రమేష్,సెక్రటరీలు బిజ్జాల మహేష్,సుగ్గుల చంద్రశేఖర్,మాజీ అధ్యక్షులు తాటిపల్లి రవీందర్,జంగాల హనుమంతరావు,పోలీష్ సిబ్బంది పాల్గోన్నారు.

# అనుమతిలేని శ్రీచైతన్య విద్యాసంస్థను సీజ్‌చేసిన ఎంఈవో

## విద్యార్థి తల్లిదండ్రులు అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని నూతనంగా నెలకొల్పుతున్న శ్రీ చైతన్య విద్యా సంస్థకు ఎలాంటి అనుమతులు లేవని విద్యార్థి సంఘాల సమాచారం మేరకు జిల్లా విద్యాధికారి నారయణరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక విద్యాధికారి శ్రీధర్ బాబు శ్రీ చైతన్య పాఠశాలను తనిఖీ చేసి పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేవని పాఠశాలను సీజ్ చేయడం జరిగింది. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేవని ఆయన తెలిపారు. విద్యార్థి, విద్యార్థిని తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వం గుర్తించిన పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలన్నారు. ప్రభుత్వ అనుమతి వచ్చే వరకు ఈ పాఠశాల మూసివేయబడుతుందని, అనుమతి పొందిన తర్వాతనే పాఠశాలను తెరవాలని ఆయన తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనుమతి లేని పాఠశాలను మూసివేయాలని పాఠశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# అనాధలకు వృద్దులకు అండగా ఉంటాం

మునగాల, మేజర్‌న్యూస్ : అనాధలకు వృద్దులకు అండగా ఉంటాంమని సామాజిక కార్యకర్త ఎర్నేని శరత్ అన్నారు.మండలం లోని ముకుందాపురం లో ఇందిరా శరణాలయం లో వృద్దులకు అన్నదానం నిర్వహించారు. ఈ సంధర్బంగా నడిగూడేం మండలం వేణుగోపాళ్ళపురం కు చెందిన శరత్ సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీను,వెంకన్న, కోటయ్య, బస్వంత్, శంకర్,అనీల్, రాము,బోసుబాలు వంశీ చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 21న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన ఈ నెల 21 న ఉదయం 10ః30 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానిన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్‌కరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

## సమిష్టి కృషితో అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే పదాస్మవతి ఉత్తమ్





నడిగూడేం,మేజర్‌న్యూస్:అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పని చేయాలని సమిష్టి కృషి తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే పదాస్మవతి ఉత్తమ్ పద్మావతి అన్నారు. బుధవారం నడిగూడేం మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన సర్వ సభ్య సమావేశం లో ఆమే మాట్లాడారు. అధికారులు గ్రామాల్లో ఉత్పన్నమయ్యే సమస్యలు పరిష్కరించాలన్నారు. నడిగూడేం నుండి రత్నవరం,రామ చంద్రాపురం గ్రామాలకు ఉన్న రోడ్డు వస్తరిస్తామన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తెసేత పరిష్కరిస్తామన్నారు. పెండింగ్ పనులు అభివృద్ధి కార్యక్రమాలపై పలు శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం మండలం లోని 23 మంది లబ్దీదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ గుజ్జా దీపిక యుగేందర్ రావు,ఆర్డీఓ సూర్యనారాయణ,జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు,తహసిల్దార్ హేమామాలిని,ఎంపిడిఓ ఇమామ్,వైస్ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు,ఎంపీటీసీలు గుండు శ్రీను,శెట్టిజ్యోతి సతీష్,పల్లా నర్సి రెడ్డి,గార్లపాటి మాలతి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఏపూరి సుధీర్, పలు శాఖల అధికారులు,లబ్దీదారులుపాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని రాఘువాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేల్జూరి ఐలయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ పంజగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఐలయ్యకు 2,50,000 వేల రూపాయల ఎల్ఓసీ చెక్కును భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనికల్‌కుమార్ రెడ్డి బుధవారం బాధితుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రక్తని



స్వప్నకృష్ణ,మాజీ ఉప సర్పంచ్ అంబటి మంగమ్మచంద్రయ్య,మాజీ వార్డు సభ్యులు సిద్దగోని శ్రీకాంత్ గౌడ్,నాయకులు బుయ్య సంతోష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## అభివృద్ధిలో మునగాలను అగ్ర స్థానంలో ఉండాలి

## సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తాం..

## మాదక ద్రవ్యాల వినియోగం పై ఉక్కుపాదం

## ఎమ్మెల్యే పద్మావతిఉత్తమ్

మునగాల,మేజర్‌న్యూస్:సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తామని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. బుధవారం మునగాల మండల పరిషత్ కార్యాలయం లో సర్వ సభ్య సమావేశం లో ఆమె మాట్లాడారు. గత వేసవి లో తన నిధుల నుండి మంచి నీటి సరఫరా కు కేటాయించి నీటి ఎద్దడి లేకుండా చేసామన్నారు. పాఠ్య పుస్తకాలు గత ప్రభుత్వం బడులు పెట్టి నెలలు గడిచిన ఇవ్వలేదని తమ ప్రభుత్వం పాఠశాల ఓపినింగ్ రోజే ఇచ్చిందన్నారు. మధ్యహ్న భోజన బిల్లులు పెండింగ్ లేకుండా చెల్లించామన్నారు. అనంతరం మండలం లోని 14 మంది లబ్దీదారులకు 15లక్షలు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసారు. నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ న్యాక్ ఆధ్వర్యం లో 3 నెలలు ఉచిత శిక్షణ తీసుక్ను 27 మంది ట్రైనీలకు కుట్టు మిషన్ లు అందజేసారు. ఈకార్యక్రమం లో ఎంపీపీ యలక బిందు,వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య, జడ్పీటీసీ దేశిరెడ్డి జ్యోతి, ఎంపీటీసీలు కాసర్ల కల్పన, ఉప్పుల రజిత, కాసర్ల కోటేశ్వరావు,మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ కమాండెంట్‌గా ఎమ్మెస్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః నాగార్జునా సాగర్ ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా బుధవారం ఎమ్మెస్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగార్జునా సాగర్ ఎస్.పి.ఎఫ్. డ్యాం ఆర్.ఐ భాస్కర్ రెడ్డి జెన్కో ఆర్.ఐ. ఈశ్వర్ రావు ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ నూతన అసిస్టెంట్ కమాండెంట్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎమ్మెస్ రెడ్డికి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. సాగర్ నుండి బదిలీపై వెళుతున్న అసిస్టెంట్ కమాండెంట్ జాన్‌కు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ సామెల్ మాట్లాడుతూ అంకిత భావంతో సహకారం అందించిన సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు పుల్లయయ డిడి రెడ్డి, అంబు, ఎస్పీఎఫ్ సిబ్బంది, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో అవకతవకలకు బిజెపినే బాధ్యత వహించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆమ్ ఆద్మీ పార్టీ యువజన మరియు విద్యార్థి సంఘాలు జాతీయ కమిటీ పిలుపు మేరకు బుధ వారం లిబర్టి సర్కిల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్ స్కాంపై ఆమ్ ఆద్మీ పార్టీ ఏ వై డబ్ల్యూ, సి వై ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏవైడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లంగి విజయ్, మాలోతు సురేష్ బాబు లు మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా వెలువడిన వెలువడిన నీట్ ఎగ్జాం ఫలితాలలో ఏ ఒక్కసారి కూడా ముగ్గురికి మించి మొదటి ర్యాంకు రాలేదు అలాంటిది ఈసారి ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకు రావడం అనేక అనుమానానికి తావు ఇచ్చింది అని అన్నారు. సుమారు 23 లక్షల మంది యువత భవిష్యత్తును నిర్ణయించే ఈ నీట్ ఎగ్జామ్ లో ఇంత పెద్ద ఎత్తున అవకతవకలు జరగడం బిజెపి ప్రభుత్వ వైఫల్యం అని వారు పేర్కొన్నారు. ఇది కేవలం ఒక పరీక్ష పేపర్ లీక్ మాత్రమే కాదు మన దేశ ఆరోగ్య రంగాన్ని అతలాకుతలం చేసే ఒక పెద్ద కుంభకోణం అని అన్నారు. కేంద్ర కేబినెట్లోని కొంతమంది పెద్దలు ఒక్కొక్క విద్యార్థి దగ్గర రూ. 30 లక్షలు వసూలు చేసి పేపర్లని అమ్ముకున్నారని అన్నారు. దీనిపై ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ తక్షణ తక్షణమే స్పందించి నీట్ పరీక్షను రద్దుచేసి దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి లు నీట్ పేపర్ లీకేజీ మీద మీ గొంతు మూగ పోయిందా ..? అని ప్రశ్నించారు. నీట్ పరీక్షలను తిరిగి నిర్వహించాలి అని అలాగే దీనికి బాధ్యులైన వారందరిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి వెంటనే శిక్షించాలి అని, ఎన్ టి ఏ ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత ఇచ్చి నీట్ పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. దర్శనం రమేశ్, కొడంగల్ శ్రీనివాస్, విశాల్, మౌనిక, కంచర్ల అక్షయ్, మహమ్మద్ సోహల్, అహసాన్ తదితరులు పాల్గొన్నారు.

# గీతమ్‌లోఎఫ్ పిజిఏలు వాటి సామర్థ్యాలపై కార్యశాల

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఈఈసీఈ విభాగం ఈనెల 27-28 తేదీలలో 'ఎఫ్ పిజిఏలు వాటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడం' అనే అంశంపై రెండు రోజుల ప్రయోగాత్మక కార్యశాలను నిర్వహించనుంది. ఫీల్డ్-ప్రోగ్రామబుల్ గేట్ ఆరేస్(ఎఫ్ పిజిఏ)పై అధ్యాపకులు,పరిశోధకు లకు సమగ్ర అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు వర్క్ షాప్ నిర్వాహకుడు ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాలలో ఎఫ్ ఐపిజిఏ ఆర్కిటెక్చర్, డిజెన్ మెథడాలజీలు, ప్రోగ్రామింగ్ టెక్నికపై దృష్టి సారించే సిద్ధాంతిక సెషన్ తో పాటు ప్రాక్టికల్ ల్యాబ్ లు ఉంటాయన్నారు. సిగ్నల్ ప్రాసెసింగ్, ఎంబెడెడ్




సిస్టమ్స్, కృత్రిమ మేథతో సహా వివిధ రంగాలలో ఎఫ్పీజీఏల బహుముఖః అనువర్తనా లను అన్వేషించే అవకాశం ఇందులో పాల్గొనే వారికి ఉంటుందని కన్వీనర్ తెలిపారు. ఇందులో పాల్గొనే వారికి వాస్తవ ప్రపంచ కేస్ స్టడీస్, ప్రాజెక్టుల ద్వారా కోర్టఎల్ టెక్నాలజీస్ నిపుణులు మార్గనిర్దేశనం చేస్తారని, సంక్లిష్ట సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఎఫ్ పిజిఏల సామర్థ్యాన్ని ప్రదర్శిస్తారని. పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ అధ్యాపకులు, పరిశోధక- పీజీ విద్యార్థులు పాల్గొనవచ్చని, కార్యశాల విజయవంతంగా పూర్తయ్యాక వారందరికీ ప్రశంసా పత్రాలను బహుకరిస్తామని తెలిపారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు. ఈనెల 24వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, సీట్లు పరిమితంగా ఉన్నందున ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు, ఇతర వివరాల కోసం ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేలను pmudimel@gitam.edu . ఈ-మెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

# కూకట్‌పల్లి సర్కిల్‌లో వాడవాడలా ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గంలో రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డిలు విచ్చేశారు. ఈ సందర్భంగా వాడ వాడలా కేక్ కటింగ్ ప్రోగ్రామ్తో పాటు పలు సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారు. ఇందులో భాగంగా కెపిహెచ్బి గవర్నమెంట్ పాఠశాలలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసి, అనంతరం రమ్య గ్రౌండ్ లో భారీ కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ జూడో యాత్ర చేసి దేశంలో బిజెపిని తలదన్నే పార్టీగా ఇండియా కూటమి బలం చేకూర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బచ్చు రాజు, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, మేకల మైకల్, ఫణి కుమార్, బాబ్జి కుమార్, నల్లికాంత్ చౌదరి, శివ చౌదరి, నాగమల్లేశ్వరరావు, రాజు ముదిరాజ్, నితీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు, సోను, మహిళా నాయకురాలు బండి సుధా, సంధ్యారాణి, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ డెలివరీలను విజయవంతంగా ప్రారంభించిన బ్లూ డార్ట్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : బ్లూ డార్ట్, దక్షిణాసియాలోని ప్రముఖ కొరియర్, ఇంటిగ్రేటెడ్ ఎక్స్ప్రెస్ ప్యాకేజీ పంపిణీ సంస్థ, డ్రోన్ టెక్నాలజీలో అగ్రగామి అయిన స్కై ఎయిర్ సహకారంతో డ్రోన్ డెలివరీలను విజయవంతంగా ప్రారంభించింది. ఈ చర్య క్లీనర్, మరింత సమర్థవంతమైన డెలివరీ సొల్యూషన్ల వైపు గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. సెప్టెంబర్ 2021లో హైదరాబాద్లోని వికారాబాద్లో వారి మార్గదర్శక వివిఎల్ ఓఎస్ ట్రయల్స్ , తెలంగాణ ప్రభుత్వం యొక్క 'మెడిసిన్ ఫ్రమ్ ది స్కై' చొరవ క్రింద బివిఎల్ ఓఎస్ ట్రయల్స్ ఆధారంగా, బ్లూ డార్ట్ లాజిస్టిక్స్ కోసం డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించడంలో అగ్రగామిగా కొనసాగుతోంది. ప్రారంభంలో పెరుగుతున్న ఇ-కామర్స్ రంగంపై దృష్టి సారిస్తూ, ఈ వినూత్న విధానం షిప్మెంట్ల కోసం ఒకే రోజు డెలివరీని అందించడం ద్వారా చివరి-మైల్ డెలివరీని విప్లవాత్మకంగా మార్చడానికి సెట్ చేయబడింది, డెలివరీ సమయం, పర్యావరణ ప్రభావాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ మైలురాయి సాధన ముఖ్యంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో సమానంగా ఉంది, స్థిరమైన లాజిస్టిక్స్ పద్ధతులకు బ్లూ డార్ట్ యొక్క నిబద్ధతను నొక్కి చెప్పింది. ఈ చొరవపై, బ్లూ డార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ బాల్ఫోర్ మాన్యుయెల్ మాట్లాడుతూ, భారతదేశంలో లాజిస్టిక్స్ రంగం సంతోషకరమైన దశను ఎదుర్కొంటోంది. దేశం



యొక్క బలమైన ఆర్థిక వృద్ధి, దాని వినియోగదారుల ఆకాంక్షలు, టైర్ 2 టైర్ 3 నగరాల్లో వృద్ధి, కొనుగోలు శక్తిని గణనీయంగా పెంచింది. ఈ డిమాండ్ పెరుగుదల సామర్థ్యం మరియు స్థిరత్వాన్ని నిర్ధారిస్తూ వృద్ధిని నడిపించే వినూత్న పరిష్కారాల అవసరాన్ని నొక్కి చెబుతుంది. మేము డ్రోన్ సాంకేతికత యొక్క అద్భుతాన్ని చూస్తున్నప్పుడు, మా భాగస్వాములతో తదుపరి దశలలో అదనపు పిన్ కోడ్లను కవర్ చేయడానికి ప్రణాళికలతో ఈ సేవను మరింత విస్తరించాలని మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము. నాలుగు దశాబ్దాలుగా విస్తరించి ఉన్న గొప్ప వారసత్వంతో, బ్లూ డార్ట్ ఎక్స్ప్రెస్ లాజిస్టిక్స్ పరిశ్రమలో విశ్వసనీయత, స్థితిస్థాపకత, ప్రతిస్పందన కోసం ప్రమాణాన్ని సెట్ చేసింది. డ్రోన్ డెలివరీ కార్యకలాపాలను విజయవంతంగా ప్రారంభించడం వలన పరిశ్రమలో అగ్రగామిగా బ్లూ డార్ట్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందని అన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్ కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ మార్కండేయ నగర్ కు చెందిన ఆకోజు శోభారాణి కిడ్నీ సంబంధిత వ్యాధితో భాధపడుతుండడంతో, ఆమె కుమారుడు ఆకోజు వెంకటేష్ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా ఆయన సత్వరమే స్పందించి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000ల సీఎం సహాయనిధి ఎల్వోసీని మంజూరి చేయించారు. ఈ మంజూరి పత్రాలను మంగళవారం ఆకోజు శోభారాణి కుటుంబ సభ్యులకు కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేకమంది నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్లో కూడా నియోజకవర్గంలోని ఆరోగ్య సమస్యలతో సతమతమౌతున్న నిరుపేదలకు అండగా ఉంటానన్నారు.

## ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా వారాసిగూడా శివాజీ చౌరస్తాలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్, తదితర హిందూ సంఘాలు, బీజేపీ నాయకులు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



షేక్పేట డివిజన్లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమం లో షేక్పేట డివిజన్ అధ్యక్షులు డి సత్యనారాయణ, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సోనీ, సిహెచ్ రమేష్, స్వరూప, గీతమ్మ, తదితరులు అనురాధ తదితరులు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్**

## అపోలో క్యాన్సర్ సెంటర్స్‌లో మొదటి ఔట్ పేషెంట్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సర్వీస్ ఆవిష్కరణ



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అపోలో క్యాన్సర్ సెంటర్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మొదటి ఔట్ పేషెంట్ బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ సర్వీస్ను ఆవిష్కరించారు. కార్యక్రమం లో అపోలో హాస్పిటల్ సీఈఓ తేజస్వీ రావు, ప్రెసిడెంట్ గ్రూప్ ఆంకాలజీ ఇంటర్నేషనల్, అపోలో హాస్పిటల్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ దినేష్ మాధవన్, క్యాన్సర్ విజేత నేహా కుమారి నాగ్, డాక్టర్ పద్మజ లోకిరెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, హెమటో ఆంకాలజీ, అపోలో క్యాన్సర్ సెంటర్స్, డాక్టర్ సునీత నర్రెడ్డి, ఇన్ఫెక్షియస్ డిసీజెస్ స్పెషలిస్ట్, అపోలో క్యాన్సర్ సెంటర్స్; డాక్టర్ రవీందర్ బాబు, డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్, అపోలో హాస్పిటల్స్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేనా రాష్ట్ర కన్వీనర్‌గా మాలోత్ సైదానాయక్



కోదాడ, మేజర్‌న్యూస్ : సేవాలాల్ సేనా రాష్ట్ర కన్వీనర్‌గా మాలోత్ సైదా నాయక్‌ను నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ నాయక్ తెలిపారు. గతంలో ఉన్న త్రిసభ్య కమిటీని రద్దుచేసి, 5గురితో కమిటీ ఏర్పాటుచేశామన్నారు. ఈ నెల 21న హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు ఉంటుందన్నారు. మాలోత్ సైదా నాయక్ గత కొన్ని సంవత్సరాలుగా బాలాజీనగర్‌లో లైబ్రరీ నిర్వహించడం, సేవాలాల్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడని తెలిపారు. ఆయన నియామకం పట్ల కోదాడ నియోజకవర్గంలోని గిరిజన నాయకులు హర్షం వ్యక్తం చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

## దొంతగాని అప్పారావు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆ పార్టీ కాపుగల్లు ఇన్‌చార్జి దొంతగాని అప్పారావు గౌడ్ పేర్కొన్నారు. గ్రామానికి చెందిన దాచేపల్లి శ్రీను రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు.

# రుణాల చెక్కుల పంపిణీ

## యర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : యర్రవరం పీఏసీఎస్ పరిధిలో మంజూరైన దీర్ఘకాలిక రుణాల చెక్కులను చైర్మన్ నలజాల శ్రీనివాసరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని, గేదెలు, గొర్రెలు కొనుగోలు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. సకాలంలో పీఏసీఎస్‌కు తిరిగి చెల్లించాలని కోరారు. గుగులోతు చంద్య, విజయ, చిలకమ్మ, కార్యదర్శి హుస్సేన్, బ్రహ్మం, వెంకటేశ్వరరావు, కొండయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తోట ప్రసాద్ బాబు



కోదాడ, మేజర్‌న్యూస్ : ఆర్ ఎంపీల రాష్ట్ర ప్రెసిడెంట్ తోట ప్రసాద్ బాబు ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, ఎర్నేని బాబు, కొల్లు క్షత్రజ్ఞుడు, సాదినేని అప్పారావు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



కోదాడ, మేజర్‌న్యూస్ : కాపుగల్లు గ్రామంలో కబీరుదాసు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని ఓదార్చారు. నాయకులు పాల్గొన్నారు.

# 126 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన

## హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా...

## రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముందుగా హుజూర్‌నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద కలెక్టర్ తేజస్ సంచాలాల్ పవార్ అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాకంతో కలిసి మంత్రిని మర్యాదపూర్వంగా కలసి సన్మానించి. ఘనంగా స్వాగతం పలికారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతి, యువకులను వారి ఉద్యోగల కల్పనకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించదని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువకులకు ఎక్కువ ఉద్యోగాలు కల్పించేందుకు ఐటిఐ నిర్మాణాలను చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా ఈ రోజు హుజూర్‌నగర్‌లో నూతన ఐటిఐకి శంకుస్థాపన చేస్తున్నానన్నారు. ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు మంచిగా ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించారని, ప్రభుత్వం ఐటిఐల ద్వారా ఉపాధి కల్పనకు అధికర నిధులు వచ్చిందని యువతీ యువకులు ఐటిఊలను సద్వినియోపరచుకోవాలని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పన సగ డిప్యూ డైరెక్టర్ రాజా, మున్సిపల్ చైర్మన్ గెలిలి అర్చన ఎంపీపీ గూడెపు శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ నాగన్న, శంకర్ నాయక్, ఐటిఐ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి నుండే ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



*నల్గొండ జిల్లా బ్యూరో*

గ్రామ స్థాయి నుండే ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావాల్సిన అవసరం ఉందని, ఇందుకుగాను ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామస్థాయిలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో వచ్చే సోమవారం నుండి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామ స్థాయిలో విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి హామీ ప్రజా పాలన తదితర అన్ని పథకాలు సరైప విధంగా లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత గ్రామ, మండల స్థాయి టీములపై ఉందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులను చేపట్టడం జరిగిందని ఈ పనులపై శుక్రవారం నుండి ప్రతిరోజు ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్, ఇంజనీర్లతో సమీక్షిస్తానని ఆయన తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు ఈ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# సికిల్‌సెల్ అనీమియా నిర్మూలన ప్రత్యేక కార్యక్రమం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో ఆధ్వర్యంలో సికిల్ సెల్ అనీమియా నిర్మూలన ప్రత్యేక ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ సికిల్ అనే వ్యాధి గురించి విద్యార్థులకు, హాజరైన సభ్యులకు ఆ వ్యాధి గురించి క్లుప్తంగా వివరించి ముఖ్యంగా దేశంలో ఈ వ్యాధి గిరిజన ప్రాంతాల్లో వ్యాపిస్తుందని, ఇది జన్యుపరంగా వస్తుందని, ఈ వ్యాధి అంటువ్యాధి కాదన్నారు. దగ్గడం ద్వారా గాని, నీరు ద్వారా గానీ , నీటి ద్వారా గానీ ఈ వ్యాధి సోకదన్నారు. కేవలం తల్లిదండ్రుల ద్వారా మాత్రమే జన్యుపరంగా సోకుతుందన్నారు. కాబట్టి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ జిల్లా అధికారి కృష్ణన్ సార్, జిల్లా డిఎంహెచ్ఓ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గణేష్ నాయక్, డిటిడిఓ అధికారి, డిఆర్‌డిఏ అధికారులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారఖ్ చెక్కుల పంపిణీ

కోదాడ, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలోని పలు మండలాల లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముబారఖ్ చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి పంపిణీ చేశారు. 119 మంది లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, రావిళ్ల కృష్ణ, లక్ష్మి మౌనిక, ఎంపీపీలు, నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



శాలిగౌరారం మేజర్ న్యూస్‌ః పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ మాట్లాడుతూ భారతదేశానికి ఆదర్శవంతమైన నాయకుడు రాహుల్‌గాంధీ అని భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి కొమరయ్య, గూని వెంకటయ్య, ఎంపిటిసి నక్క శంకరమ్మ మల్లేష్, మాజీ సర్పంచ్ ఇంతియాజ్, వేముల గోపినాథ్, నిమ్మల కృష్ణ, భూపతి అంజయ్య, చింత ధనుంజయ, పెనుమాండ్ల నరేష్ పాకాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత బరేలి ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన



సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి మాట్లాడుతూ బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా తనదైన గుర్తింపు తెచ్చుకున్నార న్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు జగన్ నాయక్, రాణి రాజు నాయక్, సుమలత భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**దేవరకొండ :** రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం దేవరకొండ



పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలు నాయక్ కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా భారత దేశంలో పర్యటించి ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజా సంరక్షణకు కృషి చేసినటువంటి మహానాయకుడు రాహుల్ గాంధీ అని, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నటువంటి యువనేత రాహుల్ గాంధీ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న నాయకుడు అని కొనియాడారు. అనంతరం పట్టణంలో మహాలక్ష్మి మహిళా మండలి వసతి గృహానికి సందర్శించి వయోవృద్ధ స్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, యూనిస్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

**భువనగిరి (మోటకొండూరు) :** ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు యేల్లంల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ సన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుని రఘునాధ రాజు,మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్‌లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాటలాడుతు కాంగ్రెస్ పార్టీ ఆగ్రనేత, బావి భారత ప్రదాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మరిన్నో జరుపుకోవాలని, భగవంతుడు నిండు నూరెళ్ళు జీవించుటకు దీవెనలు ఇవ్వాలని కోరుకున్నట్టు తెల్పారు. ఈ జన్మదిన వేడుకలలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్,మండల ప్రదాన కార్యదర్శులు వంగల మహేష్,గిరిబోయిన మల్కయ్య,సీనియర్ నాయకులు భూమండ్ల లక్ష్మయ్య,ఆలేటి ఉప్పలయ్య,ఎగ్గిడి వెంకటేష్,తాళపల్లి వెంకటేశ్,బోట్ల జహంగీర్,జీవిలికపల్లి రాములు,లోడే మల్లేష్,జల్తారు రాజు,బొడ్డు నాగులు,తండా నారాయణా,యూత్ కాంగ్రెస్ నాయకులు జంపాల నాగచందర్,భూమండ్ల బంగారి,యూత్ కాంగ్రెస్



పట్టణ అధ్యక్షులు కాంబోజు పరుశు రాములు, జంగావెల్లి రాజశేఖర్, భూమండ్ల మహేష్,ఆలేటి ఉమేష్, వంగపల్లి నవీన్,గడ్డం గణేష్,పన్నీరు మల్లేష్ పాల్గోన్నారు.

**కోదాడ :** కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకుడు షేక్ రఫీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పిల్లలు, వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భువనగిరి :** బావి భారత ప్రదాని రాహుల్ గాంధీ జన్మదినం సందర్బంగా బుదవారం



భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆద్వర్యంలో స్దాని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గోని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్బంగా రాహుల్ గాంధీ దేశ ప్రజలకు దేశ ప్రదానిగా ఎంతో అవసరం అని అన్నారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు,బ్రెడ్‌ను పంపిణి చేసారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,కాంగ్రెస్ బీసీ నాయకులు ప్రమోద్ కుమార్‌చమాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,పిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవికుమార్,పిట్టల బాలరాజు,బర్రె నరేష్,ఆవేజ్ చీస్తీ,తదితరులు పాల్గోన్నారు.

**నడిగూడేం :** మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి



వెంకట్ రెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మేల్యే పద్మావతి ముఖ్య అథిధిగా పాల్గోని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకట్ రెడ్డి, ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు,జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు,వైస్ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు ఎంపీటీసీ గుండు శ్రీను ,మాజీ వైస్ ఎంపీపీ గుండు శ్రీనివాస్,కాసాని వెంకటేశ్వర్లు,మొక్కా బిక్షపతి, ఏపూరి సుధీర్,చలపతి రాజేష్,రమేష్,పగడాల ప్రభాకర్ రెడ్డి,గులాం మహ్మద్, కాసాని శివలింగం,సురేష్ కుమార్ కత్తి విజయ్,గుండు విజయరామారావు, లింగరాజు, నాగరపు రాము,శ్రీరాముల శ్రీను, దున్నరాజు, గుండు మహేందర్, కాసాని శివ కృష్ణ, వీరాచారి ఉన్నారు.

# అనుమతులు లేకుండా నడుస్తున్న శ్రీచైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

## ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి



నేరేడుచర్ల మేజర్ న్యూస్‌ః నేరేడుచర్ల పట్టణంలో అనుమతులు లేకుండా అక్రమంగా నడిపిస్తున్న శ్రీ చైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు నేరేడుచర్ల పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణంలో స్కూల్‌కి ఎలాంటి అనుమతి లేకుండా కొత్త బ్రాంచిలను ప్రారంభిస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. కార్పోరేట్ విద్య పేరుతోటి ధనార్జనే ధ్యేయంగా లక్షల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారులు వారికి కోమ్ముకాస్తున్నారని ఆరోపించారు. పర్మిషన్ లేకుండా విద్యాసంస్థలు నడుపుతుంటే సంబంధిత విద్యాశాఖ నిద్రావస్థలో ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు సూరం విజయ్ రెడ్డి, మహేష్, భార్గవ్, సాయి, యాసిన్, నరేష్, రాము పాల్గొన్నారు.

# సికిల్ సెల్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ కోటాచలం డిఎంహెవో

కలెక్టరేట్ చివ్వెంల మేజర్ న్యూస్‌ః సికిల్ సెల్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కోటాచలం కోరారు. బుధవారం నాడు ప్రపంచ సికెల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అనుమతితో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డి.టి.డి.ఓ. శంకర్ ఆధ్వర్యంఓ సికెల్ సెల్ వ్యాధి పట్ల గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి ఎర్ర రక్త కణాల ఆకారం సికిల్ గా మారడంతో రక్త ప్రసరణ జరగకపోవడంతో అవయవాలలో ఆక్సిజన్ అందక సికిల్ సెల్ అనీమియా వొస్తుందన్నారు. చేతులు, కండ్లు, శరీరము తెల్లగా పేలిపోవడంతో ఈ వ్యాధిని గుర్తించవచ్చన్నారు. డి.టి.డి.ఓ శంకర్ మాట్లాడుతూ ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా జూన్ 19 నుండి జులై 03 వరకు ప్రభుత్వ గిరిజన వసతి గృహాలలో సికిల్ సెల్ వ్యాదిపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పద్మావతి, సూపరిడెంట్ కె . పార్థసారధి, మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ అనసూయ, డిప్యూటి డిఎంహెచ్‌వోలు డాక్టర్ జి.చంద్రశేఖర్, డాక్టర్ ఎండి నిరంజన్, పిఓ, తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి నేత అశోక్‌గౌడ్‌కు గద్దె విజయ్‌నేత శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవిదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన తెలుగుదేశం పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు కె. అశోక్‌గౌడ్‌కు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత శుభాకాంక్షలు తెలిపారు. దేశం నాయకులు కషప్ తో కలిసి అశోక్‌గౌడ్ ని వారి నివాసంలో కలిసిన విజయ్‌నేత పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం ఆవిర్భవించిన తెలుగుదేశంపార్టీని ఈ సమాజం ఏనాటికి మరువదని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం పని చేస్తున్న అశోక్‌గౌడ్ నాయకత్వంలో రాబోయే రోజుల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా విజయ్‌నేత పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులుగా నిరంతరం ప్రజల మధ్య ఉంటు ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని ప్రజల ముందుకు తీసుకువెల్తున్నామని ఈసందర్భంగా గద్దె విజయ్‌నేత అభిప్రాయం వ్యక్తం చేశారు.

## తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్ జన్మను ఇస్తాడు-ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసిపిజి శంకర్‌రాజు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తల్లి జన్మనిస్తే,వైద్యుడు పునర్ జన్మను ఇస్తాడని,దేవుడి తర్వాత దేవుడు ఏవరైనా ఉన్నారా అంటే అది వైద్యుడు మాత్రమేఅని,అందరు ట్రాఫిక్ నియమాలను పాటించి, ప్రమాదాలను నివారించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏ.సి.పి. జి. శంకర్‌రాజు అన్నారు. బుధవారం ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్,సికింద్రాబాద్ వైద్య సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు,నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తగిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ఆనేది ప్రతి ఒక్కరి బాధ్యత,అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాలకు కారణమై కుటుంబాలకు తీరని శోకానిన మిగుల్చరాదని,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్‌చేస్తే రూ.500 మాత్రమే జరిమానా ఉండేది, ఇప్పుడు అది రూ.5,000ల వరకు విధించవచ్చని,మూడు నెలల జైలు శిక్షనుకూడా విధిస్తారన్నారు. సిగ్నల్ పడినప్పుడు ఆగే ఓపికకూడా కొందరు వాహనదారులకు లేకుండా పోతుండడం బాధకరం,తొందరగా వెళ్ళాలనే ఆత్రమే ఇలాంటి రోడ్డు ప్రమాదాలకు కారణమని,ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగ్గా వాహనం ఆపాలని,హైదరాబాద్ పోలీసు పరిధిలో 2023లో 65,413,2022లో 42,261 సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదయ్యాయని,ప్రతి ఒక్కరు వాహనం వెనుక కూర్చొన్న వ్యక్తికూడా తప్పనిసరిగ్గా సీట్ బెల్ట్ ధరించి,వాహనాలు నిర్లక్ష్యంగా నడపడంవల్ల ప్రమాదకరమన్నారు. ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం ధీర్ఘాయువును పొడిగిస్తుందని,శరీరం మనస్సును పునరుత్పత్తి చేస్తుందని, వారికి కలిగిన సందేహాలనుకూడా వివరించారు. ఈ కార్యక్రమంలో 100 మంది వైద్య సిబ్బంది,సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ జనరల్ మేనేజర్ రవికుమార్,డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్, అసిస్టెంట్ జి.ఎం. దయాకర్, యశోధ ఆసుపత్రి ఏ.జి.ఎం. శ్రీనివాస్‌రెడ్డి, ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆల్వాల్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో టెంపుల్ ఆల్వాల్ రాజీవగాంధీ విగ్రహ కూడలి వద్ద రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను మాజీ ఎమ్. ఎల్. ఏ., మైనం పల్లి హన్మంతా రావు ఆదేశాల మేరకు ఆల్వాల్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలనుపండ్లను పంచుకొని రాహుల్ కు శుభాకాంక్షలు తెలుపారు. ఈ సందర్భన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవగాంధీలు దేశానికి ఎనలేని సేవలు చెయ్యడమే కాక దేశంకోసం వారి ప్రాణాలను త్యాగంచేశారు. వారి వారసత్వాన్ని పనికివుచ్చుకొని, వారి ఆలోచన విధానంతో దేశవ్యాప్తంగా నమ్మిన సిద్ధాంతం కోసం, తన మాతృాఎమూర్తి శ్రీమతి సోనియాగాంధీ అడుగుజాధల్లో నడుస్తూ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ భలోపేతం చేస్తూ మున్ముందుకు నడిపిస్తున్న పార్లమెంతులో ప్రతిపక్షనేత రాహుల్గాంధీ అని, కాంగ్రెస్ ను మరింత భాలోపేతంచేసెందుకూ అహర్నిశలు కృా ఎషిచేస్తున్న నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి. లక్ష్మి కాంత్ రెడ్డి, సి. ఎల్. యాదగిరి, కృాఎష్ణ గౌడ్, చిట్టీ బాబు, సురేందర్ రెడ్డి, శివ శంకర్, నాగేశ్వర్ రావు, శ్రీ శైలం, నరేష్,శ్రీమతి శకుంతలా నాయుడు, ఎన్నాంనేని విష్ణు రావు, వెంకట్, సి. వినయ్, రాజు, సుదర్శన్ రెడ్డి, మంగలి విష్ణు, మధు, మొదలగువారు పాల్గొన్నారు.

# నృత్యగురువు 'రాధిక' కు ఉత్తమ ఆధ్యాత్మిక సేవాభక్తి పురస్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః కురుగంటి కళాక్షేత్రం అధినేత కురుగంటి రాధిక కు ఉత్తమ ఆధ్యాత్మిక సేవాభక్తి పురస్కారం ప్రదానం చేసారు. శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము బాసర ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది.కురుగంటి రాధిక శిష్యబృందం ఈ సందర్భంగా కూచిపూడి నృత్యప్రదర్శన విశేషంగా అలరించింది.శివశ్రీ నిర్మల సంధ్య, అంబికానంద శర్మ,శేఖర్,ప్రభాకర్, శ్రీనివాస్, ఇల్లందుల ప్రభాకర్,వెంకటేశం, రాజేందర్‌లు అతిథులుగా పాల్గొన్నారు. నృత్యం చేసిన నృత్యగురువు రాధిక శిష్యులు వీరేః డా.కుందనిక, రిశిత, శ్రేయ, ఆధ్య, అభిజిత, కీర్తన, నిత్య, సహస్ర, రితికలు కూచిపూడి నృత్యం మనోహరంగా ప్రదర్శించారు.

## కేంద్ర మంత్రులకు ఘనస్వాగతం పలికెందుకు భారీగా కదలి రావాలని బీజేపీ శ్రేణులకు పిలువు

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఇటీవల ఢిల్లీ పార్లమెంటులో, దేశం ప్రధాని నరేంద్ర మోదీ క్యాబినెట్ లో మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు ఘనంగా స్వాగతం పలికెందుకు భారీగా భారతీయ జనతా పార్టీ (ఓ. బి. సి. శ్రేణులు ) శ్రేణులు కదలి రావాలని ఆల్వాల్ సర్కిల్ 133 డివిజన్ మచ్చబోల్లారం ప్రధాన కార్యదర్శి విజయ్ మంద పిలువునిచ్చారు. కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసి, ఈ నెల 20 తేదీ న 4గంటలకు తెలంగాణ స్వరాష్ట్రం రానున్నారని, అందరు బేగం పెట విమానాశ్రయానికి 4గంటలకు హాజారుకావాలని పత్రికా ముఖంగా కోరారు.

## జవహర్‌నగర్‌లో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మేయర్, ఉప మేయర్, నాయకులు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌ః కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజును బుదవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఘనంగా నిర్వహించారు. మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలాజీనగర్‌లోని మహనీయుల విగ్రహల వద్ద వేడుకలను వైభవంగా నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేశారు. హ్యాపీ బర్త్‌డే రాహుల్ గాంధీ సార్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనాధశ్రామాల్లో పండ్లూ, మిఠాయిలు పంపిణి చేశారు. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ప్రజలెప్పుడు రుణపడి ఉంటారని గుర్తు చేశారు. కాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కచ్చితంగా అవుతురాని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

### కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి జూబ్లీహిల్స్ బీజేపీ నేతల శుభాకాంక్షలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను జూబ్లీహిల్స్ బీజేపీ నేతలు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు వారు మంత్రి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందించారు. మంత్రిని కలిసిన వారిలో పార్టీ జూబ్లీహిల్స్ అసెంబ్లీ సీనియర్ నాయకులు ఎన్‌వీఎస్ సుభాష్, బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, నగ్నూర్ సందీప్ తదితరులున్నారు.

### జె.ఈ.ఈ. మెయిన్స్‌కు ఎన్నికైన కులీ కుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థిని సత్కరించిన ఎం. సైదులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జూ పార్కులోని ప్రభుత్వ కులీ కుతుబ్ షా పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్‌లో ఫైనల్ ఈయర్ చదువుతున్న బడావత్ భూపతి జె.ఈ.ఈ. మెయిన్స్‌కు ఏంపిక అయి,53శాతం సాధించిన సందర్భంగా బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సైదులు ప్రత్యేకంగా విద్యార్థి బడావత్ భూపతిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి జె.ఈ.ఈ. మెయిన్స్‌కు సెలెక్టు కావడం తమ కళాశాలకు ఎంతో పేరు, ప్రతిష్టలు తీసుకువచ్చారని, ఈ విద్యార్థి చదువుపట్ల చూపిన శ్రద్ధవల్లనే, ఈ రికార్డును సాధించారని ఆయన చెప్పారు. ప్రతి విద్యార్థి తాము ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నమనే భావనను పారద్రోలి,తగిన లక్ష్యాన్ని చేసుకుని చదువును కొనసాగిస్తే, జీవితంలో సాధించలేనిది ఏది లేదని ఆయన గుర్తు చేశారు.

# మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి అవకాశం కల్పించాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నిజాయితీపరుడు ,తెలంగాణ సాధన కోసం అహర్నిశలు శ్రమించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని భీమ్ సైనిక్ ఫౌండేషన్ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు ములుగు రవీందర్, జి మోహన్రావు, నిషాని శంకర్,

## భీమ్ సైనిక్ ఫౌండేషన్ సభ్యుల విజ్ఞప్తి

సూరపాక సంపత్ , మాజీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎంఏ సిద్ధిఖీ లతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ సత్యనారాయణ మాట్లాడారు. ప్రజల చేత కాకా గా పిలవబడిన వెంకటస్వామి పార్లమెంటు సభ్యుడిగా ,సి డబ్ల్యూ సి మెంబర్ గా కాంగ్రెస్ పార్టీకి తన జీవితాన్ని త్యాగం చేశాడని అన్నారు. వారి కుమారుడు వివేక్ వెంకటస్వామి నిజాయితీపరుడు, ప్రజా బాంధవుడిగా కీర్తి గడించాడని అన్నారు. అవినీతి మచ్చలేని నేతగా కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా కొనసాగుతూ, పార్టీ ప్రగతి కోసం కుటుంబ సభ్యులంతా అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. విద్యాసంస్థలతో ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యాదానం చేస్తున్న మహా నాయకుడు అన్నారు. ట్రస్టులతో సమాజంలోని పేదల కోసం అనేక సేవా కార్యక్రమాలు అనునిత్యం చేపడుతున్న వ్యక్తికి ,కాంగ్రెస్ ప్రభుత్వం తమ పాలనలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇచ్చి తన తండ్రి వెంకటస్వామి త్యాగాలకు గుర్తింపు నివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ సేవాదళ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇస్మాయిల్

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం- మిద్దెల జితేందర్

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇస్మాయిల్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం చంపాపేటలోని సేవాదళ్ రాష్ట్ర కార్యాలయంలో సయ్యద్ ఇస్మాయిల్ కు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. పేదలకు మేలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని, వారి కుట్రలను తిప్పికొట్టడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలకు వివరించి వారిని చైతన్యవంతులను చేసేందుకు సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని పిలుపునిచ్చారు. **సేవాదళ్‌ను బలోపేతం చేస్తా:**సయ్యద్ ఇస్మాయిల్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమం గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేసేం దుకు తనవంతు కృషి చేస్తానని నూతనంగా నియమితులైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయ కత్వంలో కాంగ్రెస్ పార్టీని, సేవాదళ్ ను బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. తనను రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్‌కు, సీఎం రేవంత్ రెడ్డి, ఇతరులకు సయ్యద్ ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు.



# కబ్జా చేసిన స్థలంలో ప్రభుత్వ బోర్డ్

- విజయ రెడ్డి చొరవతో ఏర్పారు చేసిన రెవెన్యూ అధికారులు
- కలెక్టర్‌కి, రెవెన్యూ అధికారులు ధన్యవాదాలు చెప్పిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి,
- ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్:విజయ రెడ్డి చొరవ తో కబ్జాదారుల నుండి ప్రభుత్వ స్థలం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ స్థలమని బోర్డును రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేశారు. వివరాలు పరిశీలిస్తే ఖైరతాబాద్ నియోజకవర్గం లోని బంజర హిల్స్ డివిజన్లో గల శ్రీరామ్ నగర్ , రోడ్ నెంబర్ 12 బంజారాహిల్స్ లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించిన కబ్జాదారులను స్థానికులతో కలిసి అడ్డుకొని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ నియోజకవర్గంకంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి ఎమ్మార్వో కి కంప్లైంట్ చేసి అక్కడినుండి కబ్జాదారులను వెళ్లగొట్టిన విషయం తెలిసిందే. తదుపరి స్థానికులతో కలిసి విజయ రెడ్డి కలెక్టర్ కి కబ్జాదారుల నుండి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. విజయ రెడ్డి వినతి మేరకు కలెక్టర్ ఆదేశాలతో బుధవారం మండల రెవెన్యూ అధికారులు ఆ యొక్క ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ స్థలం అని బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వినతి పత్రాన్ని అందజేసిన వెంటనే చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాన్ని కాపాడి, ప్రభుత్వ స్థలమని బోర్డును ఏర్పాటు చేసినందుకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కి, రెవిన్యూ అధికారులకు తెలియజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# రాసి మ్యాక్స్ 'హెచ్‌డీపీఎస్'తో పత్తిలో అధిక దిగుబడి



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అతిపెద్ద పత్తి ఉత్పత్తిదారుడిగా భారతదేశానికి హోదా ఉంది. కానీ ఉత్పాదకత తక్కువగా ఉంది. ఇది 44వ స్థానంలో ఉంది. ఐదు దశాబ్దాల అనుభవం కలిగిన భారతీయ వ్యవసాయ సంస్థ రాసి సీడ్స్, తెలంగాణలో పత్తి దిగుబడిని పెంచేందుకు హెచ్‌డీపీఎస్‌తో ముందుకు వచ్చింది. ప్రత్యేకంగా ఆర్సీహెచ్ 929 వంటి సంకరజాతులు సమకాలీకరించడానికి అభివృద్ధి చేయబడ్డాయి.సిద్దిపేట జిల్లా నర్సన్నపేట గ్రామానికి చెందిన పత్తి రైతు దాసరి గణేష్ మాట్లాడుతూ ఆధునిక హైబ్రీడ్ విత్తనాలతో దిగుబడి నిలిచిపోవడం, ఉత్పత్తి ఖర్చులు పెరగడం వంటి సవాళ్లను ఎదుర్కొన్నాను. రుతుపవనాల, కూలీ ఖర్చులు నాపై ఒత్తిడిని పెంచాయన్నారు. ఇర్విన్ గ్రామానికి చెందిన కొమరం శ్రీను, ఉప్పులగూడెం గ్రామానికి చెందిన తుమ్మల భాస్కర్ ఏమన్నారంటే... 'రాసి మ్యాక్స్ ప్రాజెక్టు కింద గణనీయంగా లబ్ధి పొందాం. దిగుబడిలో గణనీయమైన పెరుగుదలను చూశాం, మంచి ఆదాయం వచ్చింది' అని తెలిపారు.రాసి మాక్స్ ప్రాజెక్ట్ మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలలో హెచ్‌డీపీఎస్ విజయవంతంగా అమలు చేసింది. అంతర్జాతీయ పత్తి నిపుణుడు డాక్టర్ కేటర్ హేక్ తెలంగాణ పత్తి క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పాదకతను పెంపొందించడానికి హెచ్‌డీపీఎస్ సామర్థ్యాన్ని చెప్పారు. ఈ ప్రాంతంలో పత్తి సాగుకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. దీనికి రాసి సీడ్స్ మద్దతు ఉందని పేర్కొన్నారు. వ్యవసాయంలో రాష్ట్రం ముందుకు సాగుతున్నందున.. భారతదేశంలో పత్తి సాగు భవిష్యత్తుకు హెచ్‌డీపీఎస్ ఒక దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు.

# అధికారులతో కలిసి కార్పోరేటర్ పాదయాత్ర



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారం కొరకు జిహెచ్ఎంసి, జలమండలి, హార్టికల్చర్ అధికారులతో కలిసి కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మి ,సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ లు బుధవారం హయత్ నగర్ డివిజన్లో పాదయాత్ర చేశారు. విటల్ వాడి ఆఫీస్ వద్ద ఉన్న చెత్త సమస్యను పరిష్కరించి గ్రీనరీ అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. వెంకటస్వామి నగర్ లోని కలుషిత మంచినీటి సమస్య ,పడాపడిన బోరు సమస్యను తీర్చాలని అధికారులకు తెలిపారు. కేశవ్ మెమోరియల్ విద్యాసంస్థలోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించి పారిశుద్ధ్యని అమలు చేయాలని, ఆర్ వి ఆర కాలేజ్ ,పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్డు డ్యామేజ్ కు ప్యాచ్ వర్క్ చేయాలని సూచించారు. డివిజన్ విద్యాలయాలకు కేంద్రంగా ఉండడంతో ఆయా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. మెయిన్ రోడ్డు పై ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమస్య, వర్షాల సమయం లో నీరు ఆగి వాహనదారులను వేధిస్తున్న విషయాన్ని అధికారుల దృష్టికి తెచ్చారు. వీటన్నింటిని ఒకటి రెండు రోజుల్లో పూర్తిచేసి సమస్యలు లేని డివిజన్ గా మార్చాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఎంసీ మారుతి దివాకర్, ఈ ఈ పెర్రాజు, ఏ ఎం ఓ హెచ్ హేమలత, ఏఈ సబిత, టౌన్ ప్లానింగ్ ఏసిపి వేణుగోపాల్, జలమండలి మేనేజర్ మహేందర్ రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ అశ్విని, నాయకులు మహేష్, జాకి ,సర్ఫరాజ్, తాజా?న్ ,నదీమ్, అభిషేక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు ఖైరతాబాద్ లైబ్రరీ సర్కిల్, బడా గణేష్, పి.జె.అర్ గారి విగ్రహం వద్ద కేక్ కట్ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఇన్చార్జ్ ఖైరతాబాద్ నియోజకవర్గం ) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఖైరతాబాద్, మేజర్ న్యూస్ :



అయోధ్య శ్రీరాముని దర్శనం ఎంతో ఆనందంగా ఉందని యూడఫ్ గుడా బీజేపీ సీనియర్ నాయకులు డి.లక్ష్మణ్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం కుటుంబ సభ్యులతో అయోధ్య శ్రీరాముని దర్శించుకొని ఆనందం వ్యక్తం చేశారు. మేజర్ న్యూస్/జుబ్లీహిల్స్

సూర్య



# డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాను అందజేసిన ఎమ్మెల్యే



దేవరకొండ మేజర్ న్యూస్ ః పట్టణంలోని 20వ వార్డు గాంధీ నగర్ కాలనీకి చెందిన మేఘవత్ లక్ష్మీకి డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాను ఎమ్మెల్యే బాలు నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లీశ్వరీ శ్రీశైలం యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, యూత్ కాంగ్రెస్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో అభివృద్ధి పనులను ప్రారంబించిన ఎమ్మెల్యే



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి మున్సిపాల్ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు బుదవారం స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డితో పాటు మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంబించారు.స్దానిక హౌజింగ్ బోర్డు కాలనీలోని అండర్ డ్రైనేజీ పనుల నిమిత్తం 1 కోటి ఎస్.డి.ఎఫ్ నిధులు,యు.జి,డి అంతర్గత మురికి కాలువల నిర్మాణ పనుల కోసం రూ॥2లక్షలు,జనరల్ ఫండ్ నిధులతో యు.జి.డి అంతర్గత మురికి కాలువ రిపేర్ల పనులు,రూ॥5లక్షలు పట్టణ ప్రగతి నిధులతో హౌజింగ్ బోర్డు కాలనీలోని పార్క్ నందు వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు ,అదేవిదంగా బహర్‌పేట యందు రూ॥2లక్షలతో జనరల్ ఫండ్‌తో మురికి కాలువలపై స్లాబ్ నిర్మాణ పనులను స్దానిక ఎమ్మెల్యే కుంభం మరియు మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు చేతుల మీదగా శంకుస్దాపన పనులు ప్రారంబించారు.ఈ కార్యక్రమములో మున్సిపాల్ కమీషనర్ రామాంజులా రెడ్డి,వార్డు సభ్యులు,నాయకులు,సిబ్బంది పాల్గోన్నారు.

# కళ్యాణి లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల పరిధిలోని గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం దేవరకొండ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే నివాసం దగ్గర 33 మందికి కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు ఒక్కొక్కరికి 100116 రూపాయాలు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద ఇంటి ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, వైస్ ఎంపీపీ యాది గౌడ్, మాజీ జెడ్పిటిసి హరి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి, చింత పల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, ఎరుకల వెంకటయ్య, గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌ని సన్మానించిన జగిన వెంకన్న




నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా సి. నారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం జగిని టెక్స్‌టైల్స్ అధినేత జగిని వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి బొకే, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గత 65 సంవత్సరాల నుండి వస్త్ర వ్యాపారం చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న జగిని సేవల గురించి ప్రతి సంవత్సరం చలివేంద్రం, ప్రజా సేవా కార్యక్రమాలు, జగిని దంత వైద్యశాల డాక్టర్ ఆదిత్య నిరుపేదలకు ఫ్రీ ట్రీట్మెంగ్ గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జగిని వెంక న్నను అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



బీబీనగర్,మేజర్,న్యూస్ః కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా బుధవారం యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పలాంచి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల,ఉర్దూ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్,పంజాల సదానంద్ గౌడ్,కాసుల సాయి గౌడ్,వేణు గౌడ్,జహంగీర్,సోమ శివ,వినోద్,నాగరాజు,మహేష్,సన్ని,తదితరులు పాల్గొన్నారు.

# వంట గది లేక ఇబ్బంది పడుతున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీలు



పాలకవీడు, మేజర్‌న్యూస్ః పాలకవీడు మండలంలోని మీగడంపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల 1998లో స్థాపించారు. ఇప్పటి వరకు ఈ పాఠశా లలో వంట గది నిర్మాణం జరగలేదు. ఇక్కడ విద్యా ర్థులు అంతా గిరిజనులు వర్షం వచ్చిందంటే వంట చెయ్యాలి అంటే మధ్యాహ్న భోజన ఏజెన్సీలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ఈ ఊరు నుండి మండల స్థాయి ప్రజాపతి ఉన్న చిన్న వంట గది నిర్మాణం చెయ్య లేని దుస్తితి అని పలువు రు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు పాఠశాల ప్రధానో పాధ్యాయులు పాఠశాల కమిటీ అందరూ కలిసి వంట గది నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

# భారీ వర్షానికి చింతలపాలెం ప్రైమరీ స్కూల్ నీళ్లమయం



చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః నిన్న చింతలపాలెం గ్రామంలో భారీగా వర్షం కురవడం ఈ వర్షానికి గవర్నమెంట్ హై స్కూల్ నందు ప్రైమరీ స్కూల్లో పాత భవనాలలో క్లాస్ రూమ్స్‌లో పెచ్చులూడి కిందపడటం ఆ సమయంలో విద్యార్థులు లేకపోవడంతో ఒక పెద్ద సమస్య తప్పిందని ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం చంద్రకళ తెలియజేశారు. ఈ రోజు సమస్యని తె లుసుకున్న చింతలపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి స్కూల్ దగ్గరికి వెళ్లి ప్రైమరీ హై స్కూల్ హెచ్‌ఎం వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యను వెంటనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని త్వరగా సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ మేజర్ న్యూస్ః పట్టణంలోని ఎల్‌ఐసి కాలనీకి చెందిన ఏడ్పుల శ్రీకాంత్ మౌనిక కుమారుడు ఏడ్పుల వేదాన్ష్ జన్మదినం సందర్భంగా బుధవారం స్వగృహంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నోడిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

# అంగన్వాడీ సెంటర్‌లలో బడిబాట కార్యక్రమం

## ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః బుధవారం కొండ మల్లేపల్లి సెక్టార్ పరిధిలోని దోనియాల అంగన్వాడీ సెంటర్లో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరాలు నిండిన, ఐదు సంవత్సరాలలోపు ఉన్న ప్రతి పిల్లలని అంగన్వాడీలో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ తెలిపారు. అంగన్వాడీలో ప్రైవేట్ బడులకు ధీటుగా ఇంగ్లీష్ బోధన, బుక్స్, యూనిఫాం ఇస్తున్నామని, అలాగే పిల్లలలో పోషణ లోపం లేకుండా వారి ఆరోగ్యం, మానసిక శారీరక ఎదుగుదలను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తెలిపారు. గ్రామంలో ఉన్నటువంటి సున్నా నుండి ఐదు సంవత్సరాల వరకు ప్రతినెల టీచరు వారి బరువులు తీసినప్పటికీ బుధవారం నాడు స్పెషల్ డ్రైవ్ కింద అందరిని బరువులు ఎత్తులు తీసి వారి పోషణ స్థితిని తల్లులకు తెలపడం జరిగింది. తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లల పోషణ స్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రంలో అంగన్వాడీ టీచర్ కె. బుచ్చమ్మ, కోట్ల శోభ, ఆర్. మంజుల తదితరులు పాల్గొన్నారు.